www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :166 | సోమవారం 20 జనవరి 2025 | పేజీలు :04 | వెల : 2.00

వారం వర్జ్యం:
షష్ఠి పూర్తి
సోమవారం , సూర్యోదయం: 6.50, సూర్యాస్తమయం: 6.04, శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, షష్ఠి పూర్తి, ఉత్తర ఫల్గుణి: సా.5.07, వర్జ్యం: రా.2.23 4.09కు, రాహుకాలం: సా. 4.30ల 6.00కు, యమగండ కాలం: ప.12.00ల 1.30కు, దుర్ముహూర్తం: సా.4.34ల 5.19కు .



**సైఫ్ సర్ నను క్షమించు**

సైన్మాలో..

### చలికాలం

| | కనిష్ఠం' | గరిష్ఠం |
|---|---|---|
| ఆసిఫాబాద్ | 9.4 | 30.8 |
| సంగారెడ్డి | 11.0 | 28.8 |
| రంగారెడ్డి | 13.5 | 28.2 |
| వికారాబాద్ | 13.2 | 28.3 |
| మహబూబ్నగర్ | 14.7 | 30.0 |
| కామారెడ్డి | 15.1 | 31.0 |
| రాజన్న సిరిసిల్ల | 15.3 | 29.0 |
| నాగర్ కర్నూల్ | 15.4 | 30.0 |
| భూపాలపల్లి | 15.5 | 29.5 |
| కరీంనగర్ | 15.5 | 29.0 |

### కోడిగుడ్ల ధరలు

**హోల్ సేల్ / రిటైల్ 5.40**

హైదరాబాద్ 480-00
వరంగల్ 482-00
డజను గుడ్లు రూ.72-00



### బులియన్ ధరలు



హైదరాబాద్
(24క్యారెట్లు) 81,110
(22క్యారెట్లు) 74,350

**వెండి** (కేజీ)
హైదరాబాద్
1,04,000






# 450 కోట్లతో కొత్త ఐటీ పార్క్

**- హైదరాబాద్లో పెట్టుబడికి క్యాపిటల్ ల్యాండ్ ఒప్పందం - 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం - సింగపూర్లో కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్రెడ్డి సమావేశం - పాల్గొన్న రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు బృందం**

హైదరాబాద్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : హైదరాబాద్ 'ఐటీ సెక్టార్' సిగలో మరో మణిహారం చేరనున్నది. క్యాపిటల్ ల్యాండ్ రియల్ ఎస్టేట్ సంస్థ త్వరలో నగరంలో రూ.450 కోట్లతో అత్యాధునిక ఐటీపార్క్ ను నిర్మించనున్నది. సింగపూర్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ కంపెనీ ప్రపంచ ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ సంస్థల్లో మేటి. ఈ సంస్థ హైదరాబాద్లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐటీ పార్కు చేపట్టనున్నది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సారథ్యంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం సదరు కంపెనీ ప్రతినిధులతో ఆది వారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలోనే ఆ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ లో పెట్టు బడులు పెడతామని అధికారికంగా ప్రకటించారు. ఉన్నతస్థాయి సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ



జయేశ్ రంజన్, టీజీ ఐఐసీ ఎండీ విష్ణువర్ధన్రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, క్యాపి టల్ ల్యాండ్ కంపెనీ ఇం మేనేజ్మెంట్ సీఈవో గౌరీశంకర్ నాగభూ షణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డియా మనోహర్ కియాతానీ పాల్గొన్నారు.

**అత్యాధునిక సదుపాయాలు**

క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్మించ నున్న ఐటీ పార్కులో బ్లూచిప్ కంపెనీలు కోరుకునే అత్యాధునిక సదుపాయాలు, గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లకు అనువైన సౌకర్యాలుబిఅందుబాటులోకి రాను న్నాయి. ఐటీ పార్క్ రాకతో హైదరాబాద్ ఐటీ ఇమేజ్ మరింత పెరుగుతుందని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది. క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ఇప్పటికే హైదరాబాద్లో అనేక ప్రాజెక్టులు ప్రారంభించింది. ఇప్ప టికే అంతర్జాతీయ టెక్ పార్క్ (ఐటీపీ హెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్ పెర్ల్ పార్క్ ను విజయవంతంగా నడిపిస్తు న్నది. కంపెనీ జూలై లేదా ఆగస్టులో 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ న్నూ అందుబాటులోకి తీసుకురానున్నది. అలాగే పీహెచ్ రెండో దశ పనులను 2028 నాటికి పూర్తి చేయనున్నది.

'ఇందిరమ్మ ఇండ్ల' కోసమే

# హౌసింగ్బోర్డు పునరుద్ధరణ

**- రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ బోర్డు గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి, అందులో పనిచేసే ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే 'ఇందిరమ్మ ప్రభుత్వ' లక్ష్యమని, అందుకే గృహ నిర్మాణ సంస్థను పునరుద్ధరించామని వివరించారు. హైదరా బాద్లోని మంత్రుల నివాసంలో 'తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ,

- తరువాయి 2 లో..

# కేంద్ర బడ్జెట్ పై గంపెడాశలు

హైదరాబాద్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి అప్పగించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తూ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేస్తోం ది. ఆర్థికపరంగా ఒక్కో అవరోధాన్ని అధిగమి స్తోంది. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), మెట్రో రెండో ఫేజ్, మూసీ పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ సహా పలు అభివృద్ధి పనుల పైనా దృష్టి సారించింది. ఇందులో భాగంగా నిధుల సమీకరణపై దృష్టి పెట్టిం ది. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న పార్లమెం ట్లో వార్షిక బడ్జెట్ ప్రవేశ పెడుతున్నందున, ఆ బడ్జెట్పై గంపెడాశలు పెట్టుకు న్నది. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుకు రూ.1.70 లక్షల కోట్లు వెచ్చించాల్సి వస్తుండటంతో, ఆ వ్య యంలో కొంతైనా కేంద్రం ఇవ్వాలని ఇప్ప టికే ప్రతిపాదనలు పంపింది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఇతోధికంగా ఇచ్చే నిధుల్లోనూ తెలంగాణకు ఇచ్చే మొత్తాన్ని పెంచాలని విజ్ఞప్తి చేసింది. ఉపాధి హామీ పథకం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధు ల వినియోగంలో వెసులుబాటు కల్పించాలని కొరింది.

**ఏయే ప్రాజెక్టుల మీదంటే..?**

తెలంగాణ ప్రభుత్వం ఆర్ఆర్ ఆర్, మెట్రో రెండో ఫేజ్,



మూ సీ పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ పనులను ప్రతిష్మాత్మకంగా చేప డుతున్నది. ఇందులో భాగంగా రూ.34 వేల కోట్లతో ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు డీపీఆర్ను సిద్ధం చేసింది. నిధుల్లో రూ.7 వేల కోట్లకు విలువైన ఉత్తర భాగాన్ని కేంద్రం నిర్మించేందుకు ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు దక్షిణ భాగాన్ని కూడా కేంద్రమే నిర్మించాలని అడుగుతున్నది.

ఇందుకు అ వసరమైన నిధులను సైతం ఈ బడ్జెట్లో నే ప్రతిపాదించాలని కోరింది. అలాగే, ఫ్యూచర్ సిటీని కలుపుకొని మొత్తం రూ. 32 వేల కోట్లతో ప్రభుత్వం మెట్రో రెండో ఫేజ్ పనులు చేపట్టనున్నది. ప్రాజెక్టును 50:50 నిష్ప త్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి చేస్తే బాగుంటుందని, అందుకు అనుగుణంగా సగం నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. గుజరాత్లోని సబర్మతి నది పునరుజ్జీవానికి నిధులు ఇచ్చినట్లుగానే, మూసీ పునరుజ్జీనా నికీ కేంద్రం నిధులు ఇవ్వాలని విన్నవిం చింది. మూసీ రివర్ ఫ్రంట్లో భాగంగా సీవ రేజీ ప్రాజెక్టులు, వంతెనల నిర్మాణానికి రూ.14 వేల కోట్లు అవసరవుతాయని, అందుకు కేంద్రం సహకరించాలని ప్రతిపా దనలు పంపింది. హైదరాబాద్ చుట్టపక్కన 27 మున్సిపాలిటీలతో పాటు వరంగల్ అండర్ గ్రౌండ్ సీవరేజీ మాస్టర్ ప్లాన్ను రూ.22 వేల కోట్లు అవసరం అవుతాయని, అమృత్-2 స్కీమ్ కింద ఈ నిధులు మం జూరు చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు

# తప్పు నాదికాదు..ఆయనదే!

హైదరాబాద్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిందితులు తమ తప్పులను ఒకరిపై ఒకరు తోసేసుకుంటున్నారు. తప్పు నాదికాదు, ఆయనదే అంటూ విచారణ అధి కారుల ముందు తమ గోడు వెళ్లబోసుకుంటున్న తీరు ఈడి, ఎసిబి అధికారుల్లో చర్చానీయాం శంగా మారింది. నిధులు విదేశీ కంపెనీకి బదిలీ చేయడంలో తన పాత్ర లేదని కెటిఆర్ అంటుం డగా.. కెటిఆర్ చెబితేనే తాను లండన్లోని ఫార్ములా ఈ ఆపరేషన్ (ఎస్ఇఒ) సంస్థకు బదిలీ చేశానని ఆరవింద్ రావులు విచారణ సందర్భంగా ఎసిబి, ఈడి అధికారులకు వాంగ్మూలాలు ఇచ్చారు. వీరిద్దరి వాంగ్మూలాలు పరస్పరం విరు ద్ధంగా ఉన్నాయి. ఈ కేసు నుంచి తప్పించుకునేం దుకు వీరిద్దరు నాటకాలు ఆడుతున్నారని ఇట్టే అర్థం అవుతుంది. నిధులు బదిలీ చేయమని కెటి ఆర్ ఆదేశించిన వాట్సాప్



2

చాటింగ్ను అరవిందుకుమార్ ముందు జాగ్రత్త చర్యగా తన వద్ద భద్రపర్చు కోవడం ఇక్కడ చొప్పుకోదగ్గ విశేషం. ఈ కాపీలను ఎసిబి, ఈడి అధికారులకు అరవిందుకుమార్ అందించడంతో

# 'ఇందిరమ్మ ఇండ్ల' కోసమే హౌసింగ్బోర్డు పునరుద్ధరణ

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థను పునరుద్ధరించి, లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమ కూర్చుకుందని వివరించారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా గృహ నిర్మాణ సంస్థను బలో పేతం చేశామన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశలవారీగా రాష్ట్రంలో అర్హులైన పేద లందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని పునరుద్ఘాటించారు. ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అను గుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గ్యారంటీ పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు రూ.5లక్షల స్కీమ్తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, ఇందుకు గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్య క్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సీనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై గంపెడాశలు

పంపింది. సెమీ కండక్టర్ మిషన్, ఎంఎస్ఎంఈలకు సహకారంహైదరాబాద్ కు సెమీకండక్టర్ల పరిశ్ర మలు తరలివస్తున్నాయని, ఈ క్రమంలో రాష్ట్రాన్ని సెమీ కండక్టర్ మిషన్లో చేర్చి మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిం చాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరింది. దీనిలో భాగంగానే రాష్ట్రప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి ఎంఎస్ఎంఈ టెక్నాలజీ అభివృద్ధి నిధి ఏర్పాటు చేయాలని, పీఎస్ఐ పథకాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరింది. తెలంగాణ పరిధిలోని 65 ఐటీఐలను ఆధు నీకరిస్తున్న నేపథ్యంలో ఆ పనులకు చేయూ తనందించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో పాటు ఎలక్ట్రానిక్స్ రంగాల్లో యువతకు నైపుణ్యం కల్పించేందుకు తగినన్ని నిధులను మంజూరు చేయాలని విన్నవించింది.

**ప్రత్యేక సాయంకోసం వేడుకోలు..**

రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే గ్రాంట్లు, మూల ధన వ్యయానికి ఇచ్చే ప్రత్యేక నిధులతో పాటు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్కు కేటా యింపులు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అలాగే, ఉపాధి హామీ పథకంతో పాటు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ నిధులను వినియోగంలో వెసులు బాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రమని, రాష్ట్రం ఆర్థిక లక్ష్యాలను అధిగ మించేందుకు కావాల్సిన రుణాలు తీసుకునేందుకు వెసులుబాటు కల్పించాలని విన్నవించింది. ఇవే కాకుండా రైల్వే ప్రాజెక్టు లకు సంబంధించి ప్రభుత్వం మరికొన్ని ప్రతిపాదనలు పంపింది. కేంద్రం వచ్చే నెల 1న పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం కూడా బడ్జెట్ రూపకల్పనకు కసరత్తు ప్రారంభించింది. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయింపులను ప్రభుత్వం కేంద్రంపై బోలెడన్నీ ఆశలు పెట్టుకున్నది. కేంద్రం ఇక తెలంగాణకు ఎంత సాయం చేస్తుందో తెలియాలంటే బడ్జెట్ విడుదలయ్యే వరకూ వేచి చూడాల్సిందే.

# తప్పు నాదికాదు..ఆయనదే!


కెటిఆర్ గొంతులో వెలక్కాయపడి నట్లయ్యింది. 10వ కార్ రేస్ కోసం హెచ్ఎండిఎ నుంచి రూ.56 కోట్ల నిధులు అక్రమంగా దారి మళ్లించారని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఫిర్యాదు చేయడంతో ఎసిబి, ఈడి అధి కారులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఐఎఎస్ అధికారి అరవిందుకుమార్, హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిలతో పాటు గ్రీన్కో కంపెనీ ఎండి అనీల్ కుమార్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నింది తులందర్ని ఎసిబి, ఈడి అధికారులు సుదీర్ఘంగా విచారించింది. విచారణలో నిధుల బదిలీపై అర విందుకుమార్ వాంగ్మూలం ఇచ్చారు. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకే తాను హెచ్ఎండిఎ నుంచి నిధులు విడుదల చేయాలని హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎ ల్ఎన్ రెడ్డికి ఆదేశాలు ఇచ్చానని, ఆ తరువాతనే హెచ్ఎండిఎ బ్యాంక్ ఖాతా నుంచి లండన్లోని ఫార్ములా ఈఆపరేషన్ (ఎస్ఇఒ) సంస్థకు రూ.46 కోట్లు బదిలీ అయ్యాయన్నారు. ఇదే విషయంపై హెచ్ఎండీఎ బోర్డు నిధుల దుర్వినియోగంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జనవరి 6న ఐఎఎస్ అధికారి అర్విందు కుమార్కు మెమో జారీ చేసింది. దీనికి వివరణ ఇస్తూ జనవరి 24న ఆయన సిఎసు వివరణ లెటర్ రాశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఎక్స్ నెకట్స్ జెన్ సహా ఎంఎయుడి ఒప్పందాలు, డబ్బులు ట్రాన్స్ఫర్ చేసిన వివరాలను వెల్ల డించారు. అప్పటి మున్సిపల్ మినిస్టర్ కెటిఆర్ ఆదేశాల మేరకే హెచ్ఎండిఎ బోర్డు నిధులను ఫార్ములా ఈ ఆపరేషన్కు చెల్లించినట్లు వివరించారు. ఇదే విషయాన్ని ఎసిబి, ఈడి అధికారుల విచారణలో అరవిందకుమార్ వాంగ్మూలం ఇచ్చారు. కాగా ఎసిబి, ఈడి విచారణలో కెటిఆర్ మాత్రం అర విందుకుమార్ వాంగ్మూలానికి వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చాడు. తాను నిధులు బదిలీ చేయమని ఎవరిని ఆదేశించలేదని, నిధుల బదిలీ విషయం మొత్తం అధికారులే చూశారని, నిబంధనలు కూడా వారికే తెలుసని, తనకేమి తెలియదని కెటిఆర్ వాంగ్మూలం ఇచ్చాడు. కేసు నుంచి తప్పించుకునేందుకు కెటిఆర్ ఈ విధంగా తప్పుడు వాంగ్మూలం ఇచ్చారనే ఆరోపణలు కూడా విని పిస్తున్నాయి.

# రాహుల్ గాంధీ రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు



హైదరాబాద్, జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే రాహుల్ గాంధీ రాష్ట్రానికి రావాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలకు 100 రోజులు ఎప్పుడో పూర్తయ్యాయని, వీటి అమలుపై రాహుల్ గాంధీ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. "జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు... నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, వృద్ధులు, రైతులు, దళితులకు ఇచ్చిన హామీలపై ఏంచేశారు? ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్ రెడ్డి మోసం చేస్తుంటే... ప్రజల దృష్టి మళ్లించేందుకు రాజ్యాంగం పేరిట ఆందోళనలు చేపడుతున్నారు. భారత రాజ్యంపై పోరాటం అంటూ రాహుల్ గాంధీ భారత రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు. మన దేశంలో అంబేద్కర్ ను, ఆయన రచించిన రాజ్యాంగాన్ని అవమానించిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీనే. అంబేద్కర్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణమైన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీనే. కానీ, బీజేపీ సర్కారు అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చింది. కాంగ్రెస్ నేతలకు ఎప్పుడూ గాంధీ కుటుంబ భజన తప్ప మరో నేతను గౌరవించే సంస్కృతి లేదు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 సీట్లు ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారు



హైదరాబాద్, జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) :

రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఇందూరులో పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, కానీ ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... పసుపు బోర్డు ఏర్పాటుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనిని రాజకీయ కోణంలోనే ప్రకటన చేశారన్నారు. నిజంగా రైతుల కోసమే ఈ నిర్ణయమైతే పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించాలన్నారు.ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారన్నారు. పసుపు బోర్డు కోసం బీఆర్ఎస్ పార్టీయే పోరాటం చేసిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే పసుపు బోర్డు కోసం కృషి చేశానన్నారు. నిజామాబాద్కు విమానాశ్రయం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీ అర్వింద్పై ఉందన్నారు.







# నాణ్యత లోపిస్తున్న సిసి రోడ్లు అధికారులచూపు కరువు



నారాయణఖేడ్ ,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పిప్రి లోని డబల్ బెడ్ రూమ్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లకు అధికారులు పర్యటించకపోవడంతో సిసి రోడ్ కాంటాక్ట్ లు రూల్స్ కు విరుద్ధంగా నామ మాత్రపు ఇసుక వేస్తూ అధికంగా డస్ట్ వేయడంతో సిసి రోడ్లు మూడునాళ్ళ ముచ్చటే లాగా తొందరగా పాడవుతున్నాయని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామాల్లో ప్రతి కాలనీలో నాణ్యమైన సిసి రోడ్లు నిర్మించడానికి అధికంగా నిధులు ఖర్చు చేసి నిర్మిస్తున్న సిసి రోడ్లు అధికారులు పర్యవేక్షించకపోవడంతో ప్రభుత్వం కల తక్కువ కాలంలోనే సీసీ రోడ్లు ధంసమైతున్నాయి, ఇప్పటికైనా పై అధికారులు పర్యవేక్షించి నాణ్యమైన మెటీరియల్ వేసేటట్లు ఆదేశాలియాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



జహీరాబాద్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : ఎమ్మెల్యే కోనింటీ మాణిక్ రావు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులుపంపిణీ చేయడం జరిగిందని జహీరాబాద్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొత్తం 12 మంది లబ్ధిదారులకు గాను రూ.3,62,500/- విలువ గల చెక్కులను అందజేసినట్లు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ , మైనార్టీ అధ్యక్షులు వహీద్, తాజా మాజి ఎంపీటీసీ లు రాములు ,బస్వరాజ్ ,తాజా మాజి సర్పంచ్ లు కరణ్ రాజ్ ,అబ్రహం,దిడిగి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఖాసీం పూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి నాయకులు గులాబ్ సింగ్ దత్త రెడ్డి ,పిజి శంకర్ ,శ్రీనివాస్, రత్నం,మధు,సత్తార్ ,బి అర్ ఎస్వీ నాయకులు నవీన్ తేజా, సుమన్ , తదితరులు పాల్గొన్నారు .

# సిపిఎం రాష్ట్ర మహా సభ లను విజయవంతం చేయాలి



ఝరాసంగం ,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : ఈ నెల 25 తారీకు నుండి 28 వరకు ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి కేంద్రంగా 4వ రాష్ట్ర సిపిఎం మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం జహీరాబాద్ నియోజక వర్గం ఎల్గొయి గ్రామం ఝరాసంఘం మండల్ నందు జిల్లా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో డప్పు, కోలాటం శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు , డప్పు కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి పి ఎన్ ఎం రాష్ట్రానాయకులు నల్లగొండ శంకరన్న డప్పు మరియు కోలాటం శిక్షణను ఇచ్చారు. అదే విధంగాఈ నెల 25న సంగారెడ్డి లో జరిగే బహిరంగ సభకు వివిధ రకాల అన్ని విశేష కళా రూపాలతో వందల డప్పులు, కోలాటాలు,కళాకారులు హాజరు కనున్నారు కనుక కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని 25 తేదీన జరిగే రాష్ట్ర సిపిఎం బహిరంగ సభకు విజయవంతం చేయాలనికోరారు .ఈ కార్యక్రంలో ప్రజానాట్యమండలి జిల్లా జిల్లాప్రధాన కార్యదర్శి నాగభూషణం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినం అంజయ్య,సభ్యులు ఏసు జహీరాబాద్ మండలం కార్యదర్శి రాజు ఎల్గోయి నర్సింలు శంకర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# వీరశైవ సమాజం చౌకి మఠం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవం

సదాశివపేట,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : సదాశివపేట పట్టణంలో గల చౌకీమట్టం నందు వీరశైవ సమాజం చౌకి మఠం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సమాజం అధ్యక్షులుగా చీల మల్లన్న ప్రధాన కార్యదర్శిగా పిల్లోడి విశ్వనాథం కోశాధికారిగా పులుమామిడి వీరేశం , గౌరవ అధ్యక్షులుగా బోడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొవ్వూరి విజయ్ కుమార్ గంటల బసవరాజ్ మరియు గ కార్యవర్గ సభ్యుల చే పూజ గురువర్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి శరస్థల బ్రహ్మ 108 శ్రీ శివయోగి శివచార్య మహా స్వామి వారు మాట్లాడుతూ వీరశైవ ధర్మం చాలా ప్రాచీనమైనటువంటిది అత్యంత పవిత్రమైనటువంటిది గురుపరంపరలో వీరశైవ ధర్మాన్ని మనందరం ఆచరిస్తూ ముందు తరాలకు ఈ ధర్మాన్ని ఆపాదించే బాధ్యత మనందరిపై ఉంది అని ఉపదేశం అందజేశారు. సమాజం సభ్యులందరికీ పూజ గురువర్యులు మంగళ ఆశీస్సులు తెలియజేశారు. సమాజం అధ్యక్షులు చిల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లోడే విశ్వనాథం మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల కాలం పరిధిలో భాగంగా మాకు అందజేసినటువంటి బాధ్యతలను మేము విస్మరించకుండా సమాజ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద మఠం లింగానంద్ స్వామి, జంగమ మహేశ్వరులు, జిల్లా వీర శైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ఎడ్ల బజార్ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాష్ మరియు రాచన్న చౌకీ మఠం కార్యవర్గ సభ్యులు సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# లక్ష డప్పులు - వెయ్యి గొంతుల ప్రదర్శనను విజయవంతం చేయాలి

## - ప్రజా కవి మిట్టపల్లి సురేందర్




ఉమ్మడి వరంగల్ జిల్లా ,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : ధర్మసాగర్ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా జనవరి 20న హన్మకొండలో జరిగిన సంఘీభావ ర్యాలీ విజయవంతమైంది. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న జరగనున్న "లక్ష డప్పులు - వెయ్యి గొంతులు" భారీ సాంస్కృతిక ప్రదర్శనకు మద్దతుగా ఈ ర్యాలీని మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా కవి మిట్టపల్లి సురేందర్, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, కాజీపేట లింగయ్య మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాలను కొనియాడారు. ఉద్యమానికి విస్తృత మద్దతు ఈ కార్యక్రమానికి వివిధ కులాలు, పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు తెలిపాయి. వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుండి ప్రజలు సభలో పాల్గొని తమ నినాదాలను వినిపించాలని వారు కోరారు. వెయ్యి స్తంభాల గుడి నుండి నక్కలగుట్ట వరకు ర్యాలీ హన్మకొండలోని వెయ్యి స్తంభాల గుడి నుండి నక్కలగుట్ట వరకు జరిగిన సంఘీభావ ర్యాలీ సందర్భంగా డప్పు కళాకారులు తమ ప్రదర్శనతో ప్రజల మనసులను దోచుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, జర్నలిస్టులు కొట్టే శ్రీనివాస్, బొడ్డు కరియప్ప, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతి, బీసీ సంఘాల నాయకులు అమ్మ వేణు, టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు సహా పలు వర్గాల ప్రముఖులు పాల్గొన్నారు. మండల స్థాయిలో సమీక్షలు మండల స్థాయి నాయకులు, యూత్ నాయకులు, ఎక్స్ సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగకు సంఘీభావంవర్గీకరణ అమలు కోసం చివరి దశలో ఉన్న ఈ ఉద్యమానికి ప్రజలు విస్తృత మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగనున్న "లక్ష డప్పులు - వెయ్యి గొంతులు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు నేతలు పిలుపునిచ్చారు.


# గ్యాస్ సిలిండర్ పేలి వికలాంగురాలు మృతి



కల్హేర్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : గ్యాస్ సిలిండర్ పేలి మంటల్లో చిక్కుకొని దివ్యంగురాలు కంది ప్రేమల( 50) సజీవ దహనం అయిన చెందిన సంఘటన నిజాంపేట మండలంలోని నాగ్దార్ గ్రామంలో జరిగిందని కల్హేర్ ఎస్సై వెంకటేశం తెలిపారు. కల్హేర్ ఎస్సై వెంకటేశం కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నాగ్దార్ గ్రామానికి చెందిన కంది లింగయ్య కు ఒక కుమారుడు కూతురు ఉన్నారు. కూతురు ప్రేమల పుట్టుకతోనే దివ్యాంగురాలు తండ్రి ఉన్నంతకాలం తండ్రి సంరక్షణలో పెరిగింది తండ్రి మరణానంతరం ఇంట్లో నుండి కుటుంబ సభ్యులు బయటకు పంపివేశారు. దీంతో ఆమె గ్రామంలోని పాఠశాల భవనాలలో ప్రయాణ ప్రాంగణంలో పాడుపడిన ఇళ్లల్లో నివాసం ఉంటూ కాలం గడిపేది. ఇటీవల గ్రామానికి చెందిన ఓ దాత ఎస్సీ కాలనీ పక్కనే రేకుల షెడ్డు నిర్మించి ఇచ్చారు. గత కొంతకాలంగా ఈ షెడ్డులోనే ప్రేమల జీవనం కొనసాగించేది శనివారం రాత్రి గ్యాస్ సిలిండర్ పై వంట చేసుకున్న ప్రేమల వంట పనులు ముగించుకున్న అనంతరం పూర్తిగా గ్యాస్ సిలిండర్ బంద్ చేయలేదు కొద్దిపాటి గ్యాస్ లీక్ అయినా ఆమె గమనించలేదు షెడ్డులో విద్యుత్ సరఫరా లేకపోవడంతో దీపాన్ని వెలిగించింది. దీంతో ఒక్కసారిగా షెడ్డులో పొగలు మంటలు అలముకున్నాయి. ప్రేమల దివ్యాంగురాలు కావడంతో బయటకు రావడానికి ఎత్నించి విఫలమైంది. దీంతో మంటలు ఉద్రిక్తం అయి చెలరేగడంతో రేకులు వేడెక్కి మంటలను ఆర్పేందుకు వ్యక్తులను దగ్గరకు రానివ్వలేదు. అంతలోనే సిలిండర్ పేలిపోవడంతో ప్రేమల సజీవ దాహనం అయి మృతి చెందిందని ఎస్సై వెంకటేశం తెలిపారు. ఆమె కూతురు భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కొత్త రేషన్ కార్డు పై అపోహలు వద్దు ఎమ్మార్వో శివకృష్ణ

నాగలిగిద్ద,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : నాగల్ గిద్ద మండల రెవిన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో శివకృష్ణ విలేఖర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన కొత్త రేషన్ కార్డు లో తమ పేరు రాలేదని ప్రజలు అధైర్యపడొద్దని తెలిపారు.కొత్త రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఎవరి పేరు రాలేదో వారు గ్రామసభలో ఒక తెల్ల కాగితం పై తమ పేర్లను, ఆధార్ కార్డులను జతచేసి పంచాయతీ కార్యదర్శికి కానీ ఉన్నంత అధికారులకు ఇవ్వాలని తెలిపారు.



## కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : సంజీవనరావుపేట్ గ్రామ సమీపంలోని తుప్పల వాగు పైన వంతెనను గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేశానని దాని కాంట్రాక్టులు పొంగులేటి నరసింహారెడ్డి రావడంతో అతను పనిని ప్రారంభించక ఆలస్యం చేసి ఇప్పుడు ప్రారంభించారు దానికి ఇప్పుడు ఉన్నా ఎమ్మెల్యే నేను మంజూరు చేసిన పనులను తను చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. అలాగే గత 70 సంవత్సరాల నుండి ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నారాయణఖేడ్ లో గ్రంథాలయం ఒక కిరాయి భవనంలో చిన్న గదిలో ఉండేది అని నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రంథాలయ భవనాన్ని శాంక్షన్ చేయించి నిర్మింపజేసి ప్రారంభింప చేశానని ఇప్పుడు దానికి ఫోజులు కొడుతూ వీడియోలు పెడుతూ నేను చేశాను అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీ భూపాల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోచయ్య, నాయకులు శ్రీనివాస్, శంకర్ రావు, నాగారపు అంజయ్య, బేగారీ యాదగిరి, సుధాములు తదితరులు ఉన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేత



జహీరాబాద్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : జహీరాబాద్ నియోజకవర్గం వివిధ గ్రామాలకు చెందిన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం. ఉజ్వల్ రెడ్డి జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గెస్ట్ హౌస్ లో 14 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ యం. పి. టి. సిలు,మాజీ సర్పంచ్ లు,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జహీరాబాద్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం హై స్కూల్ లో 2004-2005 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనం. వివిధ రాష్ట్రాలలో వివిధ వృత్తుల నిర్వర్తిస్తున్నప్పటికి ఆదివారం వారందరు ఒక్క తాటి పై చేరారు. చిన్ననాటి వారి జ్ఞాపకాలు నెమరు వేసుకుని అట పాటలతో సంతోషంగా గడిపారు. వారికి విద్య అందించిన గురువులను సైతం ఈ కార్యక్రమానికి పిలిచి సన్మానం చేసారు. దాదాపు 60 మంది విద్యార్థులు ఒక్కటైయారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ గేమ్స్ నిర్వహించుకున్నారు. స్టేజి పై నృత్యలతో అలరించారు. వారితో పాటు వారి గురువులకు సైతం అట పోటీలు నిర్వహించారు. అనంతరం వారికీ విద్యను బోధించిన గురువాలకు సన్మానం చేసి వారి గురుదక్షిణ తీర్చుకున్నారు.




# పెన్ గన్ క్యాలెండర్ ఆవిష్కరించిన యువ నాయకులు మాటూరు రాజు కుమార్

ఝరాసంగం,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : అనుదినం ప్రతిక్షణం ప్రజల గొంతై ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పనిచేస్తూ ముందుకు సాగుతున్న ఏకైక పత్రిక పెన్ గన్ తెలుగు దినపత్రిక అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాటూరు రాజు కుమార్ అన్నారు. ఆదివారం నాడు ఝరాసంగం మండల కేంద్రం లో పెన్ గన్ 2025వ నూతన కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఎడిటర్ రాయి కోటి నర్సిములు నాయకులు సుధాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

ఝరాసంగం,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా పెన్ గన్ పత్రిక ఉంటుందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్ మాజీ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ లు అన్నారు. ఆదివారం వారు పెన్ గన్ నూతన క్యాలెండర్ విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ పెన్ గన్ పత్రిక ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని, ప్రజల పక్షమని అన్నారు.. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు నర్సాపూర్ శ్రీనివాస్ రెడ్డి, మేదపల్లి పరమేశ్వర్ పాటిల్, జొన్నగావు , కృష్ణ టౌన్ అధ్యక్షులు ఎజాజ్ బాబా, వీరన్న పటేల్ జీర్లపల్లి నావజ్ రెడ్డి, దిగంబర్,తదితరులు పాల్గొన్నారు.



# క్యాలెండరును ఆవిష్కరించిన అభిలాష్ రెడ్డి

**- నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించి, ప్రశంసించారు**



ఝరాసంగం,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం లో పెన్ గన్ న్యూస్ పేపర్ వారు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండరును కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు అభిలాష్ రెడ్డి తన స్వహస్తాలతో ప్రారంభించి తన మిత్రులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ పెన్ గన్ వార్త పత్రిక నిరంతరం ప్రజల సమస్యలతో పాటు,సామాజిక దృక్పతంతో పనిచేస్తుందని కొనియాడారు. పత్రిక మీడియాలో పెన్ గన్ పత్రిక చాలా ప్రఖ్యాతిగాంచిందని, జిల్లాలో మరియు రాష్ట్ర నలుమూలల జరిగే ప్రతి ఒక్క సమస్యను వార్త రూపకంగా మలిచి, పాత్రికేయులు సేకరించిన వార్తలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, నరసింహ,రాజ్ కుమార్, భాస్కర్ రెడ్డి, రజాక్ ,యువకులు లక్ష్మణ్, నర్సింహ, మజార్ అహ్మద్, ఖైరుద్దిన్, పరమేశ్వర్, భాను, బన్నీ, మహేష్, అశోక్, సందీప్ రెడ్డి,సంతోష్,రమేష్,వినోద్, శ్రీను, మనీష్, అనిల్, సునీల్, విష్ణు, చింటు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్ గన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఝరాసంగం,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ని పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు అద్వర్యం లో యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దప్పూరు సంగమేష్,యూత్ కాంగ్రెస్ ఝరాసంగం మండల ప్రధాన కార్యదర్శి, బి ఎస్ ఎస్ %అ%.జనని ఫౌండేషన్ అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్, వనంపల్లి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుభాష్ బానోత్, కొల్లూరు మాజీ వార్డు సభ్యులు వై నగేష్, ఎం విష్ణు గార్ల సమక్షం లో ఝరాసంగం మండల కేంద్రంలో 2025 సంవత్సరం పెన్ గన్ దినపత్రిక నూతన క్యాలెండర్ ని ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంఐఎం అధ్యక్షులు మోహిద్ పటేల్



నారాయణఖేడ్,జనవరి 20 ( పెన్ గన్ న్యూస్ ) : మండల పరిధిలోని జుక్కల్ శివారులో మోడల్ డిగ్రీ కళాశాల సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హంగర్గా.బి గ్రామానికీ చెందినా షేక్ రఫీ కుటుంబాన్ని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో కలిసి పరామర్శించిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహిద్ పటేల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

